# థ్రిల్

## ఎమ్. రజనీ శకుంతల

బావా! అక్కా జాగ్రత్త. అవసరం అయితే వెంటనే టెలిగ్రాం ఇవ్వు. వెంటనే వచ్చేస్తాను..."

"బావా! ఇప్పటికి ఆరోసారి చెప్పడం. మీకేం భయం లేదు. అక్క మీకేనా ప్రాణం! మాకూనూ. తమరు మాత్రం బెంగ పెట్టుకోకుండా ఉండండి. వాటు..." నవ్వుతూ అంటున్న బావ్మర్దిని బాధగా చూస్తూ...

"నీకేం తెలుసోయ్ ! పెళ్ళాం పురిటికని పుట్టింటికి వెళ్తాంటే ఆ భర్త పడే బాధ. పిల్లా, జల్లా వద్దనుకుంటున్న వాడివి..." నిష్టూరంగా అన్నాడు శ్రావణ్.

అతను తనవైపే చూడ్డంలో నారిం కదుపుని త్వరత్వరగా ప్లాట్‌ఫాం బయటకు నడిచాడు.

"కుర్రకారు ఏరేవేరు...!" ఆయన సంభసింగా నవ్వుకుంటూ అనుకున్నారు.

* * *

"గురూ! ఆ శ్రావణ్ గాడు ఫ్రీ బర్డ్ అయిపోయాడు. మనందరం కల్సి ఇక భజన, పూజ మొదలుపెట్టాలి..." కమల్ స్వరూప్‌తో అన్నాడు.

"అవున్నా! ముడ్డెల్లవరకూ వాళ్ళావిడ తిరిగిరాదు. మనందరికీ భలే ఛాన్స్... కానీ వాడ్ని..." హుషారుగా అన్నాడు కుమార్.

శ్రావణ్ అప్పుడే ఆఫీస్ లోపలికి వస్తూ కనిపించాడు వాళ్ళకి.

శ్రావణ్ కేసెట్ పెట్టి రివైండ్ చేశాడు. అది రివైండ్ అయ్యేలోగా తమ వెంట తెచ్చిన చిప్స్, కాజు, మిక్చర్ వగైరా ప్లేట్స్‌లో సర్దేసారు అందరూ కల్సి. స్కాచ్, విస్కీ, రమ్, బీర్ ఎవరికేది కావాలో అది ఒంపుకున్నారు

"అబ్బ! మీ ఇద్దరూ ఇక ఆపండి. ట్రైన్ బయలుదేరడానికి టైమ్ అయింది. ఏవండీ! ఇంకేమైనా మాట్లాడండి. మళ్ళీ ఎప్పటికి చూస్తానో. 'కాన్పు' ఆడదానికి 'మరోజన్మ' అంటారు. నేను మళ్ళీ మిమ్మల్ని..." ఆపైన మాట్లాడడానికి వాసంతికి మాటలు రాలేదు.

వీళ్ళందర్నీ ఇంకా బాధపెట్టడం ఇష్టం లేనట్లు ట్రైన్ కూత వేసి బయలుదేరింది మెల్లగా.

"ఆరోగ్యం జాగ్రత్తండీ! డెలివరీ కాగానే ఫోన్ చేస్తారు. రండి..." కిటికీనుండి 'టాటా' చెప్తూ దిగులుగా చూసింది భర్తవైపు మరోసారి వాసంతి.

అంతకు రెట్టింపు దిగులుగా ఉన్నాడు శ్రావణ్.

ట్రైన్ క్రమంగా వేగం పుంజుకుని కనుమరుగయ్యింది.

"యా... హూ...! మూడు నెలల వరకూ మనం ఫ్రీ బర్డ్...! యా... హూ!" హుషారుగా రెండు చేతులు పైకెత్తి వెనక్కి తిరిగాడు.

అంతవరకూ ఆ భార్యాభర్తల సంభాషణ అంతా వింటున్న అరవయ్యేళ్ళ ముసలాయన శ్రావణ్ ప్రవర్తనకి ఆశ్చర్యంగా అతన్నే చూడసాగాడు.

ఒక్కసారిగా అందరూ చుట్టుముట్టారు.

"గురూ! ఇక ప్రోగ్రామ్స్ నువ్వే బుక్ చెయ్యి" కుషీగా అన్నాడు మదన్.

"ఆ! చేస్తా... చేస్తా... ఖర్చు మీరు భరాయిస్తానంటే ..." అన్నాడు శ్రావణ్.

"ఓకే గురూ! ఖర్చు మాదే. నీవేం దిగులుపడకు" అభయం ఇచ్చాడు కుమార్.


"సరే ఈ రోజు ప్రోగ్రాం ఏంటి...?"

"ఏముంది. ఆఫీస్ కాగానే కేసెట్ తీసుకుని మీ ఇంటికి వచ్చేస్తాం... అది చూస్తూ మందూ, మాకు అరేంజ్ చేసుకుందాం... ఓకేనా...!"

అందరూ ఒక్కసారిగా 'ఓకే' అనుకున్నారు. ఆఫీసర్ అటు రావటంతో ఎవరి సీట్లోకి వాళ్ళు వెళ్ళారు.

* * *

వాసంతి ఇంట్లో లేకపోవటంతో శ్రావణ్‌కి చెప్పలేనంత హాయిగా వుంది. అలాగని వాసంతి అంటే శ్రావణ్‌కి ప్రేమ లేదని కాదు. వచ్చేంత ఇష్టం. కానీ ఆమె లేనప్పుడు మాత్రం 'చిరుతిండి' లేకుండా ఉండలేడు.





దానికితోడు చెప్పుకోట్ట ఫ్రెండ్స్. ఒక మనిషి పూర్తి జీవితంలో సగం తను చేసే ఫ్రెండ్‌షిప్ మీద ఆధారపడి ఉంటుందనడానికి శ్రావణ్ ఉదాహరణ.

ఫ్రెండ్స్ కేసెట్ తీసుకుని వచ్చేసరికి ఏడవుతుందన్నారని రాగానే హాల్లో అన్నీ రెడీ చేసిపెడుతున్నాడు.

టీపాయ్ మీద గ్లాసులు పెట్టాడు. ప్లేట్స్ సిద్ధం చేశాడు. ఫ్రిజ్‌లో నుండి ఐస్ క్యూబ్స్ తీసి ఫ్లాస్క్‌లో వేసి పెట్టాడు. ఇల్లంతా నీట్‌గా సర్దాడు.

ఏడున్నర అయ్యేసరికి ఢిలఢిల మంటూ దిగారు ఫ్రెండ్స్ అందరూ.

"ఏరా! బ్లూ కేసెట్ దొరికిందా...?" ఉత్సాహంగా అడిగాడు శ్రావణ్.

"లేదు. అది లేదని 'మాయాబజార్' కేసెట్ తెచ్చాం" అన్నారు.

దిగులుగా మొఖం పెట్టిన శ్రావణ్‌ని చిలిపిగా చూస్తూ "మేం తల్చుకోవటం, దొరకకపోవడమూనా...! అసలు సిసలైన కేసెట్. త్వరగా వి.సి.ఆర్‌లో పెట్టు..." అంటూ అందించాడు స్వరూప్.

శ్రావణ్ కేసెట్ పెట్టి రివైండ్ చేశాడు. అది రివైండ్ అయ్యేలోగా తమ వెంట తెచ్చిన చిప్స్, కాజు, మిక్చర్ వగైరా ప్లేట్స్‌లో సర్దేసారు అందరూ కల్సి.

స్కాచ్, విస్కీ, రమ్, బీర్ ఎవరికేది కావాలో అది ఒంపుకున్నారు గ్లాసుల్లోకి. ఐస్ క్యూబ్స్ అందరికీ వేశాడు శ్రావణ్.

కేసెట్ పూర్తిగా రివైండ్ అయిపోయిందన్నట్లు సూచనగా చప్పుడయింది.

రిమోట్ కంట్రోల్‌తో ప్లే పెట్టాడు.

ఒక్కసారిగా అందరూ టెన్షన్‌గా నిటారుగా అయ్యారు. అరగంటసేపు చూసేసరికి వాళ్ళందరి




నరాల్లో వేడి, ప్రకంపన.

"గురూ! ఎమర్జెంట్‌గా ఇంటికి వెళ్ళాలి..." అంటూ కుమార్ వెళ్ళిపోయాడు.

"నా గార్ల్‌ఫ్రెండ్ దగ్గరికి వెళ్ళాలి" అంటూ మనోజ్ పరిగెత్తాడు.

మిగతా నలుగురూ మాత్రం సీరియస్‌గా కూర్చుని అంతా చూశారు.

ప్రకృతి సిద్ధమైన ఆ శృంగార కార్యాన్ని ఇంత పబ్లిక్‌గా, అసహ్యంగా, చూపిస్తున్న వైనాన్ని ఒకే ఒక్క ప్రసాద్ అసహ్యించుకున్నాడు. అతనికి చూడ్డం ఇదే మొదటిసారని కావచ్చు లేదా పెళ్ళి కాకపోవడం కారణం కావచ్చు.

మిగతా వాళ్ళు మాత్రం పూర్తిగా దాన్లో లీనమయి పోయారు. ఇలా వాసంతి లేని రోజులు మందులో, విందుంతో శ్రావణ్ ఆరు విస్కీలు, మూడు స్మాక్‌ల్లా గడిపెయ్యసాగేడు.

* * *

"డెలివర్డ్ వాసంతి. మేల్ ఛైల్డ్. బోత్ ఆర్ సేఫ్" ఆ రోజు టెలిగ్రాం అందుకుని రాజమండ్రి బయలుదేరాడు.

అతను వచ్చే టైము తెలియకపోవడంతో స్టేషన్‌కెవరూ వెళ్ళలేదు కూడా.

ఇంట్లోకి ప్రవేశిస్తున్న శ్రావణ్‌కి హాల్లో పక్కనున్న గదిలో నుండి ఒకటే అరుపులు, కేకలు వినిపించాయి.

"ఎవరబ్బా!" అనుకుంటూ భార్య గదిలోకి నడిచాడు. వాసంతి అటు తిరిగి బాబుకి పాలు ఇస్తోంది. చప్పుడికి ఇటు తిరిగింది.

"వచ్చారా?" అంది సంతోషంగా.

అటాచ్‌డ్ బాత్‌రూమ్‌లోకి వెళ్ళి కాళ్ళు కడుక్కుని వచ్చి బాబుని వళ్ళోకి తీసుకున్నాడు.

తండ్రి అయ్యాననే గర్వం అతనికి ఎంతో తృప్తిగా వుంది. ప్రేమగా ముద్దుపెట్టుకున్నాడు. "అంతా నా పోలికే కదూ!" అన్నాడు.

అవతల రూమ్‌లోనుండి కేకలు మరింతగా వినపడ్డాయి "ఏమిటది? ఎవరు!" అన్నాడు ప్రశ్నార్థకంగా శ్రావణ్.

"ఏవుంది. వదిన లేదు. పుట్టింటికి వెళ్ళింది. అమ్మ, నాన్న పెళ్ళికని బయటికి వెళ్ళారు. అన్నయ్య ఫ్రెండ్స్, వాడూనూ. ఏదో బ్లూఫిల్మ్ కేసెట్ పెట్టుకుని అదిగో ఒకటే కేకలు... అరుపులు..." వింటున్న శ్రావణ్ నిటారుగా అయ్యాడు.

"అసలు ఏవుంటుందండీ అందులో" కుతూహలంగా అడుగుతూ "అయినా నా పిచ్చిగానీ మీకలాంటివేం తెలుస్తాయి. వచ్చారుగా. రాత్రికి అన్నయ్య నడిగి ఆ కేసెట్ మనిద్దరం చూద్దాం. అందులో ఏం థ్రిల్ ఉంటుందో చూడాలి."

వాసంతి మాటలు చెంపదెబ్బల్లా అనిపించాయి శ్రావణ్‌కి. చూడాలనే థ్రిల్ నాకేకాదు, వాసంతికి కూడా ఉందన్నమాట.

బాప్‌రే!

*